RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 209 | ఆగస్టు 31 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 209 | August 31 Monday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ 2

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు




**హైదరాబాద్ జనసంఘర్షణ**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏపీ తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ ఉత్తర ఒడిశా తీర ప్రాంతాలలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం రానున్న ఇరవై నాలుగు గంటల్లో మరింత బలపడనుంది. దీని ప్రభావం కారణంగా రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని నిపుణులు స్పష్టం చేశారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారులు కఠిన ఆంక్షలు విధించారు.ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో భారీ వర్షాల హెచ్చరిక కోస్తాంధ్ర రాయలసీమ జిల్లాల్లో వాతావరణం పూర్తిగా మారిపోయి ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు కాకినాడ కోనసీమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీర ప్రాంతాల వెంబడి గంటకు నలభై ఐదు నుంచి యాభై ఐదు కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ముందస్తు సూచనలు జారీ చేసింది.

**తెలంగాణలో విస్తారంగా వానలు**

తెలంగాణలోని ఉత్తర తూర్పు జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ కేంద్రం తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం మహబూబాబాద్ వరంగల్ హనుమకొండ కరీంనగర్ భూపాలపల్లి ములుగు మంచిర్యాల జిల్లాల్లో వర్ష సూచన ఉంది. మిగతా ప్రాంతాలలో తేలికపాటి జల్లులు పడే అవకాశం కనిపిస్తోంది. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## తగ్గుముఖం పట్టిన బంగారం

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు, వచ్చే వారం కూడా ఇదే ధోరణిని కొనసాగించే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది పెద్ద ఊరటనిచ్చే అంశం. బలపడిన డాలర్: అంతర్జాతీయంగా డాలర్ వ్యాల్యూ, యూఎస్ బాండ్లకు డిమాండ్ పెరగడం. లాభాల స్వీకరణ: మదుపరులు (ఇన్వెస్టర్లు) ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గు చూపడం.

యూఎస్ ఫెడ్ సంకేతాలు: యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచవచ్చని సంకేతాలివ్వడం బంగారం, వెండి ధరలపై ప్రతికూల ప్రభావం చూపింది.

హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, గుంటూరు సహా ఢిల్లీ, ముంబై, చెన్నై నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు అమలవుతున్నాయి. అయితే, బులియన్ మార్కెట్‌లో ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి కాబట్టి కొనుగోలుదారులు స్థానిక జ్యువెలరీ షాపుల్లో సవరించిన ధరలను సరిచూసుకోవాలని సూచించారు.

## ‘ఓలీ దరాజలీ దోస్తిక్’ అవార్డును అందుకున్న మోడీ



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల ఉజ్బెకిస్థాన్ పర్యటనలో భాగంగా ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన ‘ఓలీ దరాజలీ దోస్తిక్’ అవార్డును అందుకున్నారు. తాష్కెంట్‌లో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని ప్రధాని మోదీకి స్వయంగా ప్రదానం చేశారు.ద్వైపాక్షిక సంబంధాల విస్తరణ అవార్డు ప్రధానోత్సవం అనంతరం ఇరు దేశాల నాయకులు ప్రతినిధుల స్థాయి చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్–ఉజ్బెకిస్థాన్ సంబంధాలను “కాంప్రిహెన్సివ్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్” స్థాయికి పెంచుతున్నట్లు ప్రకటించారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విమర్శనాత్మక ఖనిజాలు , విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలను మరింత పటిష్టం చేయడంపై ఇరు దేశాలు చర్చించాయి. ద్వైపాక్షిక ఆర్థిక పురోగతి కోసం ఇరు దేశాల జాయింట్ కమీషన్‌ను సెక్రటరీ స్థాయి నుంచి మంత్రిత్వ స్థాయికి పెంచాలని నిర్ణయించారు.

**ప్రధాని మోదీ భావోద్వేగ వ్యాఖ్యలు**

ఈ అత్యున్నత గౌరవం కేవలం తనకు దక్కినది మాత్రమే కాదని, 140 కోట్ల మంది భారత ప్రజలకు, భారత్–ఉజ్బెకిస్థాన్‌ల శతాబ్దాలనాటి సత్సంబంధాలకు దక్కిన పురస్కారమని

➢ మిగతా 2వ పేజిలో..

## వెలిగొండ ఘట్టం..
# నేడే ప్రారంభం




**అమరావతి జనసంఘర్షణ**

పశ్చిమ ప్రకాశం (మార్కాపురం) జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారమయ్యే చారిత్రక ఘట్టానికి రంగం సిద్ధమైంది. నల్లమల కొండలను చీల్చుకుంటూ కృష్ణమ్మ జలాలు నల్లమల సాగర్‌లోకి చేరుతున్నాయని, రేపు (సోమవారం) కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా (ఎక్స్) వేదికగా ప్రత్యేకంగా స్పందించారు. “మార్కాపురం జిల్లా గడ్డపై రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోంది. నల్లమల కొండలను చీల్చుకుంటూ కృష్ణమ్మ జలాలు నల్లమల సాగర్‌లోకి చేరుతున్నాయి” అని సీఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ జలాలు ఆ ప్రాంత ప్రజల తాగు, సాగునీటి కష్టాలను సమూలంగా తీర్చనున్నాయని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టానికి ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చిన చంద్రబాబు.. “రేపు వెలిగొండ పండుగ వద్ద కలుద్దాం” అంటూ ఉత్సాహాన్ని నింపారు. ఆగస్టు 31న (సోమవారం) గంటవానిపల్లి హెడ్ రెగ్యులేటర్ వద్ద లాకుల ద్వారా కృష్ణా

➢ మిగతా 2వ పేజిలో..

# ఫ్యూచర్ సిటీలో భారీ క్రికెట్ స్టేడియం



**హైదరాబాద్ జనసంఘర్షణ**

క్రీడా రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న హైదరాబాద్ నగరంలో మరో అసాధారణ ప్రాజెక్టు రాబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ‘భారత్ ఫ్యూచర్ సిటీ’లో అత్యంత భారీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో, ఏకంగా 1.32 లక్షలకు పైగా ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యంతో ఈ స్టేడియాన్ని రూపొందించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా రికార్డు సృష్టించిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంతో పోటీపడే స్థాయిలో ఈ సరికొత్త నిర్మాణం ఉండనుండటం విశేషం.ఈ అత్యాధునిక మెగా స్టేడియాన్ని రంగారెడ్డి జిల్లా పరిధిలోని ముచ్చెర్ల సమీపంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. భవిష్యత్తులో నగరానికి ప్రధాన హబ్‌గా మారబోయే ఈ ప్రాంతాన్ని అన్ని రకాల వసతులతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించారు. ప్రధాన రోడ్డు మార్గాలతో పాటు ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్

➢ మిగతా 2వ పేజిలో..

## ఘోర పడవ ప్రమాదం



**న్యూఢిల్లీ గరుడధాత్రి**

నార్త్ సైప్రస్‌లోని కైరేనియా (గిర్నే) నౌకాశ్రయం నుండి తుర్కియే వైపు ప్రయాణికులతో వేగంగా పయనిస్తున్న ఒక బోటు మధ్యధరా సముద్రంలో ఊహించని ఘోర ప్రమాదానికి గురైంది. బోటులో సుమారు 280 మంది ప్రయాణికులు ఉన్న సమయంలో అకస్మాత్తుగా నీరు చేరురడంతో పడవ సముద్రంలో మునిగిపోయింది. క్షణాల వ్యవధిలోనే ప్రమాదం జరగడంతో ప్రయాణికులంతా

➢ మిగతా 2వ పేజిలో..

# వెలిగొండ ఘట్టం.. నేడే ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..** జలాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నల్లమల సాగర్ రిజర్వాయర్‌లోకి విడుదల చేయనున్నారు. ఈ చారిత్రక కార్యక్రమం కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రాజెక్ట్ ప్రారంభం సందర్భంగా ముంపు నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిత్యావసరాలు, పశువుల దాణా పంపిణీకి ప్రభుత్వం ఇప్పటికే రూ. 4.07 కోట్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే.

క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్‌ఎన్‌ఎ): జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. యువతరానికి స్ఫూర్తిగా నిలవడంలో క్రీడల ప్రాధాన్యతను పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రశంసించారు. మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు. అలాగే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. ప్రతి క్రీడాకారుడికి.. మీ అంకితభావం, అభిరుచి, పట్టుదల అందరికీ గర్వకారణం. తరతరాలకు స్ఫూర్తినిచ్చే ప్రతిభావంతుడైన దిగ్గజ మేజర్ ధ్యాన్ చంద్‌కు నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. క్రీడలు అంటే కేవలం గెలవడం మాత్రమే కాదని నేనెప్పుడూ నమ్ముతా. కలలు కనడం, కష్టపడటం, ఎదురుదెబ్బలను తట్టుకొని ముందుకు సాగడం నేర్పిస్తాయి. జాతీయ క్రీడాదినోత్సవం నాడు యువతను మరింత ఎక్కువగా గేమ్స్ ఆడేలా ప్రోత్సహిద్దాం క్రికెటర్ శిఖర్ ధావన్ అన్నారు.

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోంది

### 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'

### క్రీడా దినోత్సవ ముగింపు సభలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**తిరుపతి :** అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ.. భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు కానున్నాయని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడమీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ

సింధు, పు÷-లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు. అరకు నుంచి తిరుపతి వరకు, శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్సవం(గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి) సందర్భంగా తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియ జేశారు. రాబోయే 50 ఏళ్లకు సరిపడా అత్యుత్తమ క్రీడా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని 3 జోన్లుగా(వైజాగ్, అమరావతి, తిరుపతి) విభజన చేసినట్లు తెలిపారు. క్రీడా పరికరాల తయారీ కోసం నెల్లూరు పరిసరాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తిరుపతిలో కేటాయించిన స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆడిటోరియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు పాఠశాలల గ్రౌండ్లను సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రతిభను వెలికితీసేలా కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

వెల్లడించారు.

## కొత్త కారు ప్రారంభంలో విషాదం

### అదుపుతప్పి మామపైకి దూసుకెళ్లిన కారు

**హైదరాబాద్ :** కొత్త కారు కొన్న ఓ కుటుంబం సంతోషం నిమిషాల వ్యవధిలోనే విషాదంగా మారింది. కారుకు పూజ చేయించడం కోసం అల్లుడితో పాటు గుడికి వెళ్లిన మామ.. అదే కారు కిందపడి ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఓ దంపతులు ఇటీవల కొత్త కారును కొనుగోలు చేశారు. దానికి పూజ చేయించేందుకు తమ బంధువు(మామయ్య) రామచంద్రరావును ఆహ్వానించారు. దీంతో అల్లుడు, కుమార్తెతో కలిసి పెద్దమ్మగుడికి వెళ్లారాయన. అల్లుడు కారును డ్రైవింగ్ చేస్తుండగా.. ఒక్కసారిగా అదుపుతప్పి రామచంద్రరావు మీదకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన కుటుంబసభ్యులు.. హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే.. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆయన మృతిచెందారు. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నీరు రంగు మారుతోంది

### జాగ్రత్త: చైనా హెచ్చరిక

**ఖాట్మండ్ :** హిమానీనదం బద్దలై ఇప్పటికే నేపాల్ లో వరదలు రాగా.. ఆ విపత్తు వల్ల పేరుకుపోయిన పెద్ద రాళ్లు, బురద, మంచు, ఇతర శిథిలాలతో టిబెట్ వైపున ఏర్పడిన సరస్సు పొంగుతోంది. దానిపై చైనా మరోసారి హెచ్చరిక చేసింది. ఏ క్షణాన అయినా అది ఉప్పొంగి, కిందికి దూసుకురావొచ్చని పేర్కొంది. నీటి రంగులో మార్పును అందుకు కారణంగా చెప్పింది. నేపాల్ విదేశాంగశాఖతో ఈ సమాచారాన్ని షేర్ చేసుకుంది. విపత్తు తర్వాత ఏర్పడిన సరస్సు రంగు మారుతోంది. ముదురురంగులోకి వస్తోంది. అంటే అది బద్దలయ్యేందుకు అవకాశం ఉంది అని చైనా అధికారులు వెల్లడించారు.

# ఫ్యూచర్ సిటీలో భారీ క్రికెట్ స్టేడియం

**మొదటిపేజీ తరువాయి..** అలాగే శంషాబాద్ విమానాశ్రయానికి సులభంగా రాకపోకలు సాగించే విధంగా పకడ్బందీ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్‌లో శంకుస్థాపనకు రంగం సిద్ధం? ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అందుతున్న ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్ నెలలోనే ఈ మెగా స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రాజెక్టుకు సంబంధించిన తుది తేదీలు, నిర్మాణ బాధ్యతలు చేపట్టే ఏజెన్సీ మరియు సమగ్ర షెడ్యూల్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

ప్రభుత్వం మరియు బీసీసీఐ భాగస్వామ్య అవకాశం

ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం అవసరమైన భూమిని కేటాయించనుండగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆర్థిక నిధులను సమకూర్చి నిర్మాణం మరియు నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా చర్చలు జరుగుతున్నాయి. ఈ మోడల్‌పై త్వరలోనే స్పష్టత రానుంది. ఈ స్టేడియం అందుబాటులోకి వస్తే ప్రపంచ స్థాయి క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లు ఇక్కడ నిర్వహించే అవకాశం లభించడంతో పాటు హైదరాబాద్‌కు క్రీడా పర్యాటకం పరంగా అంతర్జాతీయ స్థాయిలో అపూర్వమైన గుర్తింపు రానుంది.

## ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు

### పార్టీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

**నిజామాబాద్ :** కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే బీఆర్‌ఎస్ కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు నిర్వహించనున్న సమరభేరి కార్యక్రమాలపై బీఆర్‌ఎస్ జుక్కల్ నియోజకవర్గ స్థాయి నాయకుల సన్నాహక సమావేశం పెద్ద కొడపగల్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజలను నమ్మించి ఓట్లు తీసుకుని అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొని గ్రామగ్రామాన ప్రజలను కలవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటిలో అమలైనవి, అమలు కానివి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజల ముందు ప్రశ్నలు ఉంచి, హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మాత్రమే కాకుండా ప్రజలకు వాస్తవాలను వివరించే కార్యక్రమంగా నిర్వహించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వీజీ గౌడ్, జుక్కల్ నియోజకవర్గ సర్ ప్రోగ్రాం ఇన్‌చార్జి భిక్షపతి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దపెదర్ రాజు, నియోజకవర్గ నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

### తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ

**న్యూఢిల్లీ :** నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షితంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

## గంజాయి చాక్లెట్ విక్రేత అరెస్ట్

**హైదరాబాద్ :** షామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి కలిపిన చాక్లెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్‌కు చెందిన బైద్‌నాథ్ (29) తూముకుంటలోని తన పాన్‌షాప్ నుంచి ఈ చా÷-లకెట్లను విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు పాన్‌షాప్‌పై దాడి చేసి పెద్ద ఎత్తున గంజాయి కలిపిన చా÷-లకెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 5,298 ప్యాకెట్లు పట్టుబడగా, వాటి బరువు సుమారు 25 కిలోలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో బైద్‌నాథ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అతని భార్య పూజా కుమారి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ చాకెట్లు ఎక్కడి నుంచి తెప్పించారు? ఎవరెవరికి విక్రయించారు? వీటి వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, యువతను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి

# 'ఓలీ దరాజలీ దోస్తిక్' అవార్డును అందుకున్న మోడీ

**మొదటిపేజీ తరువాయి..** ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'దోస్తిక్' అంటే స్నేహం అని అర్థమని, ఇరు దేశాల మధ్య ఉన్న సద్భావనకు ఈ పదం చక్కటి నిదర్శనమని అన్నారు. గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) సంక్షేమం కోసం భారత్, ఉజ్బెకిస్థాన్ కలిసి ఐక్య గొంతుకగా పనిచేస్తాయని ఈ సందర్భంగా ప్రధాని స్పష్టం చేశారు.

## ఘోర పడవ ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** అగాధమైన నీటిలో పడిపోయి ప్రాణాలు కాపాడుకోవడానికి అలమటించారు. ప్రతికూల పరిస్థితుల్లో నడిసముద్రంలో చిక్కుకున్న బాధితులు సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తూ కోస్ట్ గార్డ్ సిబ్బంది రాక కోసం ఎదురుచూస్తున్నారు.యుద్ధ ప్రాతిపదికన రెస్క్యూ ఆపరేషన్: సహాయక చర్యల్లో కోస్ట్ గార్డ్ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే తీర రక్షణ దళం (కోస్ట్ గార్డ్) సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని భారీ స్థాయిలో రెస్క్యూ ఆపరేషన్‌ను ప్రారంభించారు. సముద్రంలో మునిగిపోతున్న వారిని రక్షించేందుకు హెలికాప్టర్లు, ప్రత్యేక సహాయక నౌకలను రంగాంలోకి దించారు. తీవ్రమైన సముద్ర అలల మధ్య బాధితులను సురక్షితంగా బయటకు తీసేందుకు రెస్క్యూ బృందాలు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నాయి. ప్రయాణికుల పూర్తి వివరాలు, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు.

## ఆసియా క్రీడల ముంగిట భారత బృందానికి షాక్

### ప్రాక్టీస్‌లో గాయంతో నీరజ్ చోప్రా పోటీలకు దూరం

**న్యూఢిల్లీ :** ఆసియా క్రీడల ముంగిట భారత బృందానికి షాక్ తగిలింది. జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా గాయపడ్డాడు. శిక్షణ సమయంలో అతడి చీలమండ లిగమెంట్‌కు గాయమైంది. దీంతో సెప్టెంబరులో జరగనున్న ఆసియా క్రీడలకు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని నీరజ్ చోప్రా శనివారం సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఎంతో కష్టపడిన తర్వాత లుసానె డైమండ్ లీగ్‌లో ఈ సీజన్‌లో అత్యుత్తమ (88.05 మీటర్లు)త్రోను అందుకున్నట్లు అనిపించింది. దురదృష్టవశాత్తు ఆ తర్వాత కొద్ది కాలానికే శిక్షణ సమయంలో నా చీలమండ వద్ద లిగమెంట్ చిట్లిపోయింది. వైద్యుడితోపాటు నా టీమ్‌తో చర్చించిన అనంతరం ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఇది నిరాశ కలిగించే విషయం. నా ఆటలో రిథమ్‌ను అందుకునే దశకు చేరుకున్నానని భావిస్తున్న తరుణంలో ఇలా జరగడం బాధాకరం. ఇప్పుడు నా దృష్టి పూర్తిగా కోలుకోవడం, మరింత దృఢంగా తిరిగి రావడంపైనే ఉంది' అని నీరజ్ చోప్రా పేర్కొన్నాడు. ఈ గాయం కారణంగా సెప్టెంబరు 5న బ్రసెల్స్‌లో జరగనున్న డైమండ్ లీగ్ ÷నైల్‌కు కూడా నీరజ్ దూరంకానున్నాడు. సెప్టెంబరు 11 నుంచి 13 వరకు జరగనున్న ప్రపంచ అ÷-లథెటిక్స్ అల్టిమేట్ ఛాంపియన్‌షిప్స్‌లోనూ పాల్గొనడం లేదు. ఆసియా క్రీడలు సెప్టెంబరు 19 నుంచి జపాన్‌లో ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.

## ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం బాధ్యత

### సిఎం రేవంత్‌కు నివేదిక ఇచ్చిన కమిటీ

**హైదరాబాద్** తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ అయింది. కమిటీ సభ్యులు కేశవరావు, కోదండరామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీలతో జరిపిన సంప్రదింపుల వివరాలతో కూడిన నివేదికను సీఎంకు అందజేశారు. ఉద్యమకారుల గుర్తింపు కసరత్తును జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం వారికి సూచించారు. ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి డిజిటల్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు, పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు కమిటీ వెల్లడించింది.

## గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

### బ్యాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్

### మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్ :** పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల

# పర్యావరణానికి మానవ గాయం

❑ **వూళ్లలో పిచ్చుకలు కనిపించడం లేదు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)

నగరాల్లో కనీసం కాకుల అరుపులూ వినిపించడం లేదు.. మనం చిన్నప్పుడు చూసిన ఎన్నో మొక్కలు ఇప్పుడు లేవు.. రాబందులు లేవు.. రాచనాగులు లేవు.. ఎటుచూసినా మనుషులే. మన చుట్టూ ఉన్న జీవరాశుల్లోనే ఎన్నో మాయమవుతున్నాయి.కొన్ని అంతరించిపోతున్నాయి.. మరికొన్ని అంతరించిపోయే దశకు చేరుతున్నాయి.. మొత్తానికి మనిషి దెబ్బకు మనుగడసాగించలేకపోతున్నాయి. భూమిపై జీవవైవిధ్యానానికి ఆలవాలమైన ఎన్నో ప్రాంతాలు మానవ చొరబాట్ల కారణంగా నాశనమవుతున్నాయి.అక్కడి జీవజాలంలో వేల జాతులు కనుమరుగవుతున్నాయి.కొన్ని రకాల జీవజాతులకే పరిమితమవుతున్నాయి. మానవ ప్రభావంతో భూమిపై మిగతా జీవరాశి తీవ్రంగా దెబ్బతింటోందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉష్ణమండల వర్షారణ్యాలు సహా భూమి మీద జీవవైవిధ్యానికి నిలయాలుగా ఉన్న ప్రాంతాలన్నీ ఇప్పుడు సంక్షోభంలో చిక్కుకున్నాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూమిపై అధిక భాగాన్ని మనిషే ఉపయోగించుకు ంటున్నాడని, నాలుగింట మూడింతల భూభాగంపై మనుషుల ప్రత్యక్ష ప్రభావం ఉందని చెబుతున్నారు. 71 శాతం రక్షిత పర్యావరణ ప్రాంతాలపై మనిషి ఆధిపత్యం పెరిగింది. పర్యావరణంలో జీవ సమతూకం దెబ్బతింటే కలిగే ప్రమాదాన్ని గుర్తించకుండా భూగోళంపై మనిషే సర్వాంతర్యామిగా మారుతూ మిగతా జీవజాల మనుగడకు ముప్పు తెస్తున్నాడు. ఎడారులనే మిగిల్చారు. కనీసం 1500 విశిష్ట మొక్క జాతులున్న జీవవైవిధ్య కీలక ప్రాంతాల్లో పరిశీలన చేయగా అక్కడి సహజ వృక్ష సమూహాల్లో 70 శాతం తరిగిపోయినట్లు గుర్తించారు. కనీసం 500 రకాల సకశేరుకాలున్న ప్రాంతాల్లో జరిపిన పరిశీలనలో వాటిలో 14 రకాలు అంతరించిపోయే ముప్పు ముంగిట ఉన్నట్లు తేలింది. జీవ వైవిధ్యం బాగా ఉన్న ప్రాంతాల్లో కేవలం 3 శాతం ప్రదేశం మాత్రమే మానవ తాకిడికి దూరంగా ఉంది. పెరుగుట విరుగుటకే..1950 తరువాత పట్టణ జనాభా 7 రెట్లు పెరిగింది. ఇంధన వినియోగం 5 రెట్లు అధికమైంది. ఎరువుల వాడకం ఎనిమిదింతలైంది. సముద్రాల్లో చేరుతున్న నైట్రోజన్ పరిమాణం నాలుగింతలైంది. సహజ వనరులను కొల్లగొట్టడం పెరిగింది.. కాలుష్యం అధికమైంది. ఇవి భూమిపై, సముద్రాల్లో జీవరాశుల మనుగడకు ముప్పు తెస్తున్నాయి. కాలుష్యం పర్యావరణ స్వచ్ఛతను దెబ్బతీస్తోంది. మొక్కల్లో పరాగసంపర్కంపైనా ఆ ప్రభావం పడుతుండడంతో వృక్షజాల సహజ వృద్ధి రేటు తగ్గుతోంది. సముద్రంలో వేట కారణంగానూ అక్కడి జీవవైవిధ్యానికి పొగ పెడుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా అడవులు




తరిగిపోతున్నాయి. ఉష్ణమండల అరణ్యాలైన అమెజాన్ అడవులు, ఇండోనేషియా అడవుల నరికివేత తీవ్రస్థాయిలో ఉంది. గత యాభయ్యేళ్లలో ప్రపంచవ్యాప్తంగా అడవి జంతువులు సగానికి సగం తరిగిపోయాయి. అల్పాదాయ, వర్ధమాన దేశాల్లో ఈ తగ్గుదల రేటు అధికంగా ఉంది.

**మనిషి ప్రభావం లేని ప్రాంతాలు**

అంటార్కిటికా, కెనడాలోని బొరియల్ అరణ్యాలు, అమెజాన్ నదీ పరివాహక ప్రాంతంలోని కొన్ని దట్టమైన అడవులు, కాంగోలోని అరణ్యాలు. సహారా, గోబీ, ఆస్ట్రేలియాలోని కొన్ని ఎడారులు.

# పెన్షన్ల దరఖాస్తుల గడువు పొడిగించాలి

❑ **అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలి..**
❑ **పోతంగల్ మండల కేంద్రంలో గ్రామస్తుల ధర్నా!**

పోతంగల్, /ఆగస్టు 30/ (జనసంఘర్షణ):

వితంతు, బీడీ కార్మికులు, వికలాంగుల పెన్షన్ల దరఖాస్తుల గడువును మరింత పొడిగించాలని డిమాండ్ చేస్తూ పోతంగల్ మండల కేంద్రంలో గ్రామస్తులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం పెన్షన్ల దరఖాస్తులకు ఆగస్టు 31వ తేదీని చివరి గడువుగా నిర్ణయించడంతో, వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వితంతు మహిళలు, బీడీ కార్మికులు, వికలాంగులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరికొంత సమయం ఇవ్వాలని వారు కోరారు. గడువు తక్కువగా ఉండటంతో అర్హులైన పలువురు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయలేకపోతున్నారని, దీనివల్ల



ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా సంక్షేమ పథకం నుంచి దూరం కాకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, పెన్షన్ల దరఖాస్తుల గడువును మరోసారి పొడిగించి అందరికీ అవకాశం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పోతంగల్ గ్రామస్తులు కల్లూరి బజరంగ్, లాలయ్య, పోశెట్టి, దారపు గంగారం,పండరి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలతో మాదిగల ఐక్యతకు పిలుపు

❑ **జై మాదిగ నినాదాలతో మార్మోగిన కార్యక్రమం..**
❑ **చకురే గంగాధర్‌కు ఘన సన్మానం**

కోటగిరి, ఆగస్టు 30 (జనసంఘర్షణ):

మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మాదిగలు ఐక్యంగా ముందుకు సాగాలని బాన్సువాడ నియోజకవర్గ ఎంఆర్పీఎస్ నాయకుడు పోచీరం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదిగ జై జై మాదిగ.. జై మందకృష్ణ మాదిగ.. జై అన్నా బహు సాటే.. జై డాక్టర్ జగ్జీవన్‌రామ్.. జై ఛత్రపతి శివాజీ మహారాజ్.. జై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. జై బసవేశ్వర్ మహారాజ్.. జై జ్యోతిరావు పూలే.. జై సావిత్రిబాయి పూలే అంటూ మాదిగ యువత, నాయకులు ఉత్సాహంగా నినాదాలు చేశారు. సామాజిక సమానత్వం, మానవత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని నాయకులు సూచించారు. మాదిగ జాతి అంటేనే మానవత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజం కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

**సోంపూర్‌లో అన్నా బహు సాటే జయంతికి తరలిరావాలి**

సోంపూర్‌లో అన్నా బహు సాటే జయంతి కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తవుతున్నాయని, ఈ కార్యక్రమానికి కోటగిరి మండలంలోని ప్రతి మాదిగ బిడ్డ హాజరై జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి





చేశారు. మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించడం ద్వారా వారి సామాజిక సేవలు, ఆశయాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు.

**చకురే గంగాధర్‌కు ఘన సన్మానం**

ఈ సందర్భంగా కోటగిరి ఉమ్మడి మార్కెట్ కమిటీ మండల మాజీ వైస్ చైర్మన్ చకురే గంగాధర్‌ను మాదిగ దండోరా అధ్యక్షులు కర్రే సాయినాథ్, గ్రామ ఉపసర్పంచ్ మేత్రి హౌసాజీ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఎంఆర్పీఎస్ నాయకుడు పోచీరంతో పాటు మాదిగ దండోరా నాయకులు, కార్యకర్తలు, మాదిగ సమాజ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా పాపన్నపేట కొత్త లింగాయపల్లి గ్రామానికి చెందిన నరేందర్-లక్ష్మీ (తేజలక్ష్మి) వివాహం ఆదివారం లక్ష్మీనగర్ ప్రగతి సెంటర్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి,రామతీర్థం సాయిరెడ్డి, లింగాయపల్లి వెంకటేశం సేటు, మాజీ సర్పంచులు నవీన్‌గౌడ్, ఆరేపల్లి శ్రీనాథ్‌రావు, లింగారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కాశీనాథ్‌రావు, చారి తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంతారెడ్డి తిరుపతి రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గిరికల సత్యనారాయణ మాతృమూర్తి నర్సమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకుని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు కాంతారెడ్డి తిరుపతి రెడ్డి మృతురాలు అంత్యక్రియల నిమిత్తం 5,000 రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, సంద్ర పోచయ్య, బందెల ప్రకాశం, బాలయ్య,రవి నల్ల, శ్రీనివాస్, కర్రి రాజు, సంద్రు శ్రీనివాస్, కిషన్ బిఆర్ఎస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

❑ **కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)



మెదక్ మండలం తిమ్మక్‌పల్లి గ్రామానికి చెందిన నాగోల్ల నవీన్ ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. వారి కుటుంబ పరిస్థితిని గమనించి ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్,గ్రామ ఉపసర్పంచ్ కృష్ణ, హనుమంత్, రవి, నరేందర్, గోపాల్, అనిల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మగ్ధుంపూర్ గ్రామానికి రోడ్డు మొక్షం ఎప్పుడు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)

మెదక్ మండలంలోని మెదక్ నుంచి మగ్ధుంపూర్ గ్రామ వరకు గల గురించి గ్రామ యువత గ్రామ పెద్దమనుషులు కలిసి రహదారిపై రాళ్లు ఎరుతూ నిరసన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల నుండి రహదారిలో గుంతలు వున్నా గ్రామంలో పాలిచిన మూడు సార్లు సర్పంచులు అయినప్పటికీ ఒక్కసారి కూడా రోడ్డు గురంచి ఆలోచన చేయలేదుని యువకులు అంటున్నారు. మా గ్రామానికి రోడ్డు బాగాలేక బంధువులు ఆత్మీయులు వివిధ శాఖలలో



ఉద్యాగులు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు గురి అయ్యారని అన్నారు. రోడ్డు సౌకర్యం లేక పిల్ల ఇవ్వడానికి సంచొచం తెల్పివారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ ఎమ్మెల్యే ఇప్పటికి అయ్యేనా స్పందించి కొత్త రోడ్డు వెయ్యాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కంచం సాయి కుమార్, గోపాల్, బన్నీ, ప్రదీప్, రాజు, శ్రీను, వంశీ, ఈశ్వర్, ఏసు, అశోక్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
సోమవారం
31 ఆగస్టు 2026


# మాటల తూటాలకు కాదు, ప్రజల తీర్పుకే విలువ

❑ చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 30(జనసంఘర్షణ):

భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం గురించి మాట్లాడాల్సిన సమయంలో, ఆధారాలు లేని ఆరోపణలతో రాజకీయ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. "మాఫియా" అంటూ ఆరోపణలు చేయడం చాలా సులభం. కానీ ఆ ఆరోపణలకు ఆధారాలు చూపించడం అంతే ముఖ్యం. ఎమ్మెల్యే పీఏపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని చెబుతున్న నాయకులు, ఎమ్మెల్యే కి ఎలాంటి సంబంధం లేదని ఎందుకు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు.ఆరోపణలు నిజమని భావిస్తే, రాజకీయ వేదికలపై మాటల యుద్ధం కాకుండా చట్టపరమైన సంస్థలను ఆశ్రయించి నిజానిజాలను నిరూపించాలి. భద్రాచలం ప్రజలకు ఎవరు అందుబాటులో ఉన్నారు. ఎవరు ప్రజల సమస్యలపై స్పందిస్తున్నారు. ఎవరు నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. ఎవరి పనితీరు ప్రజలకు కనిపిస్తోంది. ఇవే ప్రజలకు కావాల్సిన అసలు సమాధానాలు, "25 వేల మెజారిటీతో ఓడిస్తాం" అంటూ ముందుగానే తీర్పులు చెప్పడం రాజకీయ అహంకారానికి నిదర్శనం. ఎన్నికల సమయంలో ప్రజలే ఓటు రూపంలో అసలు తీర్పు ఇస్తారు. ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యల కోసం పనిచేస్తూ, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే నాయకత్వానికి ప్రజలే నిజమైన బలం. మాటలతో కాదు, చేసిన పనులతో సమాధానం



చెబుతాం. భద్రాచలం ప్రజలు అన్నీ గమనిస్తున్నారు... సమయం వచ్చినప్పుడు ప్రజలే సమాధానం చెబుతారు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను వెంటనే అమలు చెయ్యాలి

❑ నాన్ రెగ్యులర్ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ప్రభుత్వం మే 21వ తేదీన కనీస వేతనాలను పెంచుతున్నామని విడుదల చేసిన జీవో నెంబర్ 6 ను కనీస వేతనాలను జూన్ ఒక్కటివ తేదీ నుంచి అమలు చేస్తామన్న మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని నాన్ రెగ్యులర్ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున చేగుంట క్లస్టర్ కేంద్రంలో కనీస వేతనాలను అమలు చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కూరపాటి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు 10,15 సంవత్సరాల నుండి కనీస వేతనాలు సవరించకపోవడం వలన కార్మికులు పెరిగిన ధరలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రంగా, ఇతర కార్మిక సంఘాలతో కలుపుకొని అనేక పోరాటాలు ఆందోళనలు నిర్వహించినందున గత ప్రభుత్వం 2014 నుండి మూడుసార్లు కనీస వేతనాల సలహా మండలి నియమించినప్పటికీ జీతాలు పెంచలేదని మండిపడ్డారు. నేడు అధికారంలో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 78 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాలు పెంచాలని, అదికూడా సలహా మండలి దృష్టిలో పెట్టుకొని జీతాలు పెంచాలని ఎలాంటి సిఫార్సులను సలహాలను పరిగణలోకి తీసుకోకుండా అశాస్త్రీయంగా మే 21న కనీస వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందని ఆయన అన్నారు. తెచ్చిన వేతనాలను కూడా మూడు జోన్లుగా విభజించి అన్ని రకాల కార్మికులను కలిపి నాలుగు కేటగిరీలుగా (అన్ స్కిల్డ్, సెమిస్కిల్డ్ హై స్కిల్డ్)గా విభజించారన్నారు. అన్ని రంగాల్లో ఒకే రీతిలో జీతాలు పెంచడం వలన గతంలో వివిధ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ వివిధ రకాల పనులకు వేరువేరుగా జీతాలు చెల్లించే పద్ధతి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు



తీవ్రంగా నష్టపోతారని కార్మికులకు నష్టదాయకంగా ఉంటుందని ఆయన మండిపడ్డారు. 1948 కనీస వేతనాలు చట్టప్రకారం డాక్టర్ ఆస్ట్రాయిడ్ ఫార్ములా ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు 2016 ప్రకారం శాస్త్రీయంగా వేతనాలను లెక్కిస్తే నెలకు కనీస వేతనం 32,000గా వుంటుంది కార్మికులకు నెలకి 26,000 ఇవ్వాలి కానీ వీటన్నిటిని అమల్లోకి తీసుకోకుండా వేతనాలను నిర్ణయించిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం వలన కార్మికులకు నష్టం కలుగుతుందని అన్నారు. యజమానులకు కోట్లాది రూపాయలు లాభాలను సేకరిస్తుందని మండిపడ్డారు.పక్క రాష్ట్రం కర్ణాటకలో 60/ శాతం కార్మికులకు కనీస వేతనాలు పెంచి అమలు చేస్తుందని మన రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రానికి 30 శాతం మాత్రమే వేతనాలను పెంచి చేతులు దులుపుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పెద్ద ఫార్మా అండ్ కెమికల్స్ పరిశ్రమలు కూడా కాంట్రాక్టు పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటారని ఆయన మండిపడ్డారు ప్రభుత్వం అండదండలతో యజమాన్యం దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. మే 21న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు జిల్లాలో ఇప్పటికి ఆమాలు చేయడం లేదన్నారు. ఈ క్రింది విధంగా వేతనాలను నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆన్ స్కిల్డ్ రూపాయలు 14,000/ సెమిస్కిల్ రూపాయలు 15,000/ స్కిల్ 16,500 హైస్కూల్ 18 వేల రూపాయలుగా నిర్ణయించిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి కార్మికునికి కనీసం నెలకు రూ,,26,000/ నిర్ణయించి అమలు చేయాలని,వీడే కరువు భత్యం ప్రతి పాయింట్ కు 12 రూపాయలుగా నిర్ణయించాలని,ప్రభుత్వం ప్రకటించిన మూడు జోన్ల విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 6 ప్రకారం కాకుండా 10 శాతం పెంచి ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ వారాంతపు ఇవ్వాలని కార్మికుల శ్రమను దోచుకుంటున్న యజమానులపై లేబర్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి ఏమల్లేశం, పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

# చిన్న టాకలికి మందకృష్ణ మాదిగ రాక

❑ పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘన స్వాగతం..
❑ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ అశోక్ కామ్లే

మద్నూర్ చిన్న టాకలి,/ ఆగస్టు 30/ (జనసంఘర్షణ):




దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేడు చిన్న టాకలి గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, ఉద్యమకారుడు అశోక్ కామ్లే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మందకృష్ణ మాదిగ రాక చిన్న టాకలి గ్రామ ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన పేర్కొన్నారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఆయన సాగిస్తున్న ఉద్యమం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా, ప్రశ్నించే గొంతుకగా.. ప్రజల పక్షాన ప్రతిక్షణం వార్తలు రాస్తూ.. సామాజిక బాధ్యతతో జర్నలిజాన్ని కొనసాగిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ అశోక్ కామ్లే, మందకృష్ణ మాదిగకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మార్పు కోసం పనిచేసే నాయకులకు, ఉద్యమకారులకు మీడియా ద్వారా ప్రజల గొంతుకను వినిపించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు అశోక్ కామ్లే పేర్కొన్నారు.

# ఎత్తొండ గ్రామ ప్రజలకు ముఖ్య గమనిక

❑ చేయూత సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద కొత్త పింఛన్లకు దరఖాస్తులకు రేపే చివరి గడువు!

ఎత్తొండ,/ ఆగస్టు 30/ (జనసంఘర్షణ):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 31, 2026 చివరి తేదీ అని ఎత్తొండ గ్రామ సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ తెలిపారు. అర్హత కలిగిన గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అర్హులైన వారు గ్రామ సచివాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. చేయూత పింఛన్‌కు అర్హత కలిగిన వారు!,160 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులు, బీడీ కార్మికులు.

రేపే చివరి తేదీ.. అవకాశాన్ని కోల్పోవద్దు! అర్హత ఉన్న ఎత్తొండ గ్రామ ప్రజలు, తమకు తెలిసిన అర్హులైన వారు ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకునేలా సమాచారం అందించాలని సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ కోరారు. "అర్హత ఉండి ఇప్పటివరకు పింఛన్ పొందని వారు ఈ అవకాశాన్ని ఏమాత్రం కోల్పోవద్దు. వెంటనే గ్రామ సచివాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోండి" అని ఆమె సూచించారు. ఇట్లు మీ శ్వేతా సూర్యకాంత్ సర్పంచ్, ఎత్తొండ గ్రామం పేర్కొన్నారు.

# మంచుకొండల మాటున వినబడని ఘోష...

మంజుల పత్తిపాటి



భారతదేశానికి హిమాలయాలు
కేవలం మంచుకొండలు కావు...
దేశానికి సహజ కవచాలు,
నదులకు జీవనధారలు,
వాతావరణానికి సమతుల్యాలు,
భారత భూభాగానికి
ప్రకృతి ప్రసాదించిన ప్రాణాధారాలు..!
మనం చూస్తున్న హిమాలయాలు
కేవలం పర్యాటక ప్రదేశాలు కావు...
తరతరాల భవిష్యత్తుకు
ప్రకృతి రాసిన భద్రతా పుటలు..!
కానీ మనకు రక్షణ కవచంలా ఉన్న
హిమాలయాల ఒడిలోకి వెళ్లి,
వినోదం పేరుతో విచ్చలవిడిగా
ప్రకృతి ఒడిని చెరిపేసి...
ప్రమాదాన్ని పిలిచింది మనమే..!
ఇది ట్రైలర్ మాత్రమేనని ప్రకృతి చెబుతున్నా...
చెవిటివారిలా నటిస్తూ
చోద్యం చూస్తున్నది మనమే..!
హిమశిఖరాలు కరుగుతున్నాయంటే
హెచ్చరిక కాదా మనకు..?
ప్రకృతి కన్నెర్ర చేస్తున్నా
కనీసం సోయి ఉందా మనకు..?
నేపాల్‌లో నేడు ప్రకృతి ప్రకంపన..!
రేపు మన వంతు ఈ విధ్వంస వేదన..!
అందుకే ఇకనైనా మేల్కొందాం...
మొక్కలను నాటుదాం...
అడవులను కాపాడుదాం...
హిమాన్ని కాపాడుదాం...
భావితరాలకు కానుకగా ఇద్దాం...

రచన: మంజుల పత్తిపాటి
9347042218
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం .

# వెంకన్న కుటుంబానికి ఎమ్మెల్యే పోచారం ఆర్థిక భరోసా

❑ భూ వివాదంలో హత్యకు గురైన మాజీ సర్పంచ్ కుటుంబానికి రూ.లక్ష సాయం

వర్ని,/ ఆగస్టు 30/ (జనసంఘర్షణ):



నిజామాబాద్ జిల్లా వర్ని మండలం తగిలేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మైసం వెంకన్న భూ వివాదం నేపథ్యంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనతో తీవ్ర విషాదంలో ఉన్న వెంకన్న కుటుంబాన్ని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పరామర్శించి, మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో వెంకన్న కుటుంబ సభ్యులను కలిసిన ఆయన రూ.1 లక్ష నగదును ఆర్థికలిసహాయంగా అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, జరిగిన ఘటనపై సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంకన్న కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధిగా బాధిత కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సహాయానికి వెంకన్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో నూతన పాలకేంద్రం ప్రారంభం

❑ నందరాజ్ పాల కేంద్రం ప్రారంభించిన పోచమ్మల అశ్విని బి.శ్రీనివాస్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)






రామాయంపేట అమోఘ హోటల్ ముందు ఆదివారం నంద రాజ్ పాల కేంద్రం ప్రారంభించడం జరిగింది. పాలకేంద్రం యజమానులు పోచమ్మల అశ్విని బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పాల కేంద్రంలో ప్యూర్ గేదె పాలు మాత్రమే ఇవ్వడం జరుగుతు ఒదన్నారు.ప్లాస్టిక్ పాలు ఇవ్వడం జరగదు అన్నారు.ముఖ్యంగా కుండ పెరుగు లభిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాల కేంద్రంలో దేవునికి పూజ చేసి పాల కేంద్రాన్ని ప్రారంభించారు.

# మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (జన సంఘర్షణ)




మెదక్ మండల పరిధిలోని కోయగుట్ట మల్లన్న స్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మల్లన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఓడి బియ్యం సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. అనంతరం అన్నదాన వితరణ భక్తులకు జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి మల్లన్న తదితరులు ఉన్నారు.

# ఆదివాసి బాలిక జాహ్నవి మృతికి నిలయ వైద్యులు, పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆగ్రహం
- కుంజ శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పోలవరం జిల్లా, కూనవరం మండలం, ఆగస్టు 30(జనసంఘర్షణ):





పత్రికా ప్రకటన

ఆదివాసీ బాలిక జాహ్నవి మృతికి ఆసుపత్రి వైద్యులు, పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యమే కారణం: ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆగ్రహం

కూనవరం, 30 ఆగస్టు 2026:

కూనవరం మండలం కోతలగుట్ట ఆదివాసీ గురుకుల బాలికల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఆదివాసీ విద్యార్థిని తెల్లం జాహ్నవి అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత విచారకరమని, ఇది ముమ్మాటికీ పాఠశాల యాజమాన్యం మరియు కోతలగుట్ట hospital వైద్యుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యేనని ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యార్థినికి మొదటి రోజు కళ్ళు తిరిగి వాంతులుఅయినప్పుడే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అక్కడి వైద్యులు సరిగ్గాడయాగ్నోసిస్ చేయకుండా కేవలం వాంతుల బిళ్లలుఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రాత్రి వేళలోనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని సరిగ్గా అంచనా వేసి మెరుగైనవైద్యం కోసం వేరే ఆసుపత్రికి రిఫర్ చేసి ఉంటే ఈ రోజు జాహ్నవి సజీవంగా ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భద్రాచలం, ఆపై ఖమ్మం ఆసుపత్రులకు తిప్పేలోపే పరిస్థితి విషమించి బాలిక కన్నుమూసిందని తెలిపారు.
గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏఎన్ఎం/నర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థుల నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ మృగ్యమైందని కుంజ శ్రీను విమర్శించారు. విద్యార్థిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసినా, పాఠశాల సిబ్బంది వెంటనే స్పందించి మెరుగైన వైద్య సహాయం అందివ్వకుండా హాస్టల్లోనే పెట్టి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పాఠశాల నిర్వహణ బాధ్యతల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొందని, రెగ్యులర్ ప్రిన్సిపల్ సెలవులో వెళ్లడం, తదనంతరం ఇన్చార్జ్ బాధ్యతలను ఒకరి నుండి మరొకరికి అక్రమంగా బదిలీ చేస్తూ యాజమాన్యం గైర్హాజరవడం వల్లే ఈ అపశృతి జరిగిందన్నారు. కనీస పర్యవేక్షణ కరువై ఆదివాసీ సంక్షేమ శాఖ పాఠశాలలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని, పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకోవాల్సిన యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్లే ఏజెన్సీ ప్రాంతాల్లో ఇటువంటి మరణాలు పునరావృతమవుతున్నాయని ఆరోపించారు.

జాహ్నవి మృతికి బాధ్యులైన కోతలగుట్ట వైద్య సిబ్బందిపై మరియు పాఠశాల యాజమాన్యంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (NCST), బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, మరియు మానవ హక్కుల కమిషన్‌కు వెంటనే ఫిర్యాదు చేయనున్నట్లు కుంజ శ్రీను హెచ్చరించారు. మృతి చెందిన ఆదివాసీ విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్-గ్రేషియా ప్రకటించాలని, అలాగే ఐటీడీఏ (ITDA) ప్రాజెక్ట్ అధికారి తక్షణ సాయం కింద రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారు.

— ఆదివాసీ సంక్షేమ పరిషత్

కూనవరం మండలం, కోతులగుట్ట గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని తెల్లం జాహ్నవి అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత విచారకరమని, ఇది ముమ్మాటికీ పాఠశాల యాజమాన్యం, కోతులగుట్ట ఆస్పత్రి వైద్యుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యేనని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యార్థినికి మొదటి రోజు కళ్లు తిరిగి వాంతులు అయినప్పుడే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అక్కడి వైద్యులు సరిగ్గా డయాగ్నోసిస్ చేయకుండా కేవలం వాంతుల బిళ్లలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రాత్రి వేళలోనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని సరిగ్గా అంచనా వేసి మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి రిఫర్ చేసి ఉంటే ఈ రోజు జాహ్నవి సజీవంగా ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం, ఆపై ఖమ్మం ఆసుపత్రులకు తిప్పేలోపే పరిస్థితి విషమించి బాలిక కన్నుమూసిందని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏఎన్ఎం,నర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థుల నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ మృగ్య మైందని కుంజ శ్రీను విమర్శించారు. విద్యార్థిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసినా, పాఠశాల సిబ్బంది వెంటనే స్పందించి మెరుగైన వైద్య సహాయం అందివ్వకుండా హాస్టల్లోనే నిర్బంధించడం దారుణమన్నారు.

సెలవుల్లో పాఠశాల యాజమాన్యం పాఠశాల నిర్వహణ బాధ్యతల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొందని, రెగ్యులర్ ప్రిన్సిపల్ సెలవులో వెళ్లడం, తదనంతరం ఇన్చార్జ్ బాధ్యతలను ఒకరి నుండి మరొకరికి అక్రమంగా బదిలీ చేస్తూ యాజమాన్యం గైర్హాజరవడం వల్లే ఈ అపశృతి జరిగిందన్నారు. కనీస పర్యవేక్షణ కరువై గిరిజన సంక్షేమ పాఠశాలలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని, పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకోవాల్సిన యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్లే ఏజెన్సీ ప్రాంతాల్లో ఇటువంటి మరణాలు పునరావృతమవుతున్నాయని ఆరోపించారు. జాహ్నవి మృతికి బాధ్యులైన కోతలగుట్ట వైద్య సిబ్బందిపై, పాఠశాల యాజమాన్యంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, ఎన్ సి ఎస్ టీ , బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌కు వెంటనే ఫిర్యాదు చేయనున్నట్లు కుంజ శ్రీను హెచ్చరించారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల పరిహారం ప్రకటించాలని, అలాగే ఐటీడీఏ, ప్రాజెక్ట్ అధికారి తక్షణ సాయం కింద రూ. రెండు లక్షల ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.

# 1/70 చట్టం ప్రతిష్టంగా అమలు చేయాలి

- రాజ్యాంగం కల్పించిన ఫిఫ్త్ షెడ్యూల్ ని రక్షించాలి.
- రాజకీయాలకి అతీతంగా ఆదివాసి చట్టాల్ని కాపాడాలి.
- అధికారులు ప్రజాప్రతినిధులు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు.
- ఆదివాసి చట్టాల పరిరక్షణ కమిటీ డాక్టర్ మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య, సిపిఐఎంల్ మాస్ లైన్ కేచ్చల రంగారెడ్డి డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, ఆగష్టు 30(జనసంఘర్షణ): భద్రాచలంలో గిరిజన భవన్‌లో పూనం వీరభద్రం ఆదివాసి అభ్యుదయ సంఘం అడ్వైజర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ చందా లింగయ్య మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ చైర్పర్సన్,సిపిఐఎంల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేచ్చేల రంగారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ చట్టాల్ని నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు మరికొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ దేశంలో ఆదివాసుల సంప్రదాయాలను ప్రత్యేకతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలది అని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో అనేక సందర్భాలు 1/70 చట్టాన్ని తీసివేయడం కోసం సర్వం ప్రయత్నం చేసిన ఆదివాసుల ఐక్యతతో ముఖ్యంగా చందా లింగయ్య , గిరిజన సంఘాలు అన్నీ కలిసి చట్టాన్ని కాపాడుకుంటూ వచ్చారని వారు మరోసారి గుర్తు చేశారు. భారత రాజ్యాంగంలో ఆదివాసుల కోసం ప్రత్యేకంగా చట్టాల్ని రూపొందించిన వాటిని కాపాడుకోవాలంటే అనేక పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో చట్టాన్ని నిర్వర్యం చేసి కొంతమంది బడాబాబులు వాళ్ల పెత్తందారితనాన్ని పెంపొందించుకోవడం కోసం ఆదివాసి చట్టాలను అమలు చేయకుండా అడ్డుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకాని సందర్భంలో ఏజెన్సీ జిల్లాలలో 1/70 చట్టం అమలు చేయొద్దని, జీవో నెంబర్ 120 కూడా ప్రభుత్వం తీసుకొచ్చిందని వారు గుర్తు చేశారు. 1980 సంవత్సర కాలంలో చట్టాల్ని కాపాడుకునే సందర్భంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.1986 సంవత్సరంలో కూడా చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాలు పూనుకున్నాయని వారు అన్నారు. మరోసారి ఆదివాసులు అభివృద్ధి చెందారని ఏజెన్సీలో చట్టాల్ని వద్దని హైకోర్టుకెళ్లడం ఆదివాసి ప్రజల్ని మోసం చేయడమే అని,వారు ప్రభుత్వాలు గుర్తించాలి అని వారు అన్నారు.ఆదివాసి చట్టాలను కాపాడాలని ఏజెన్సీలో ఫిఫ్త్ షెడ్యూల్ ని ప్రతిష్టంగా అమలు చేసి రక్షించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లా లలో ఏజెన్సీ చట్టాలని అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో వజ్జా నరసింహారావు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, గుగ్గల రామకృష్ణ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, కోర్స చినబాబు దొర అభ్యుదయ సంఘం భద్రాచలం ఉపాధ్యక్షులు, ఏం చిట్టిబాబు అభ్యుదయ సంఘం,సిపిఐఎంల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు దాసరి సాయన్న, పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండగల రామ్ చరణ్, సిపిఐఎంల్ మాస్ లైన్ నాయకులు కనుక ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ అబ్దుల్లా కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

- మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్ష.
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి?

పోతంగల్, /ఆగస్టు 30 /(జనసంఘర్షణ):



నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం, పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అబ్దుల్లా సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం సయ్యద్ అబ్దుల్లా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్లాను, కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదం నుంచి బయటపడేందుకు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని బాజిరెడ్డి గోవర్ధన్ ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోరే కిషన్, తెల్ల రవి, సూదం నవీన్, హారిఫ్, సయ్యద్ ఏజాజ్, కప్ప సంతోష్, సయ్యద్ మాజిద్, జల్లాపల్లి ఫారం గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. విషాదంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను స్థానికులు అభినందించారు.

# గద్వాలలో గంజాయి గుబులు!

- బైక్‌పై గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్.. 6 కిలోల సరుకు స్వాధీనం!!

గద్వాల/, ఆగస్టు 30 /(జనసంఘర్షణ):



గద్వాల పట్టణంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు.. గద్వాల మార్కెట్ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై సంచుల్లో గంజాయిని రహస్యంగా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పట్టణ పోలీసులు వారిపై నిఘా పెట్టి అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయగా సుమారు 6 కిలోల గంజాయి బయటపడటంతో స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అరెస్ట్ చేశారు.

**గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది?**

ఈ అక్రమ రవాణా వెనుక అసలు సూత్రధారులు ఎవరనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఈ కేసును పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

**గంజాయి రవాణాపై ఉక్కుపాదం!**

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, గంజాయి విక్రయాలు, రవాణాకు సహకరించే వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..!

- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శలు.. 'కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా'పై బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

బాన్సువాడ, /ఆగస్టు 30/ (జనసంఘర్షణ):



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. 'కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా' కార్యక్రమంలో భాగంగా బాన్సువాడలో నిర్వహించిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.

**అభివృద్ధి పనులు మా హయాంలోనే చేపట్టాం**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాన్సువాడ నుంచి నిజామాబాద్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, నిజాంసాగర్ కాలువల లైనింగ్‌తో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టామని బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేయడం వల్లే ఆయా అభివృద్ధి పనులు ముందుకు సాగాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో చేపట్టిన పనులను ప్రస్తుత ప్రభుత్వం తామే చేసినట్లు చెప్పుకోవడం సరికాదని విమర్శించారు. "దమ్ముంటే కొత్తగా నిధులు తీసుకురండి.. మరిన్ని అభివృద్ధి పనులు చేసి చూపించండి" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం !**

ప్రజలు ఇచ్చిన అధికారంతోనే బాన్సువాడలో బీఆర్ఎస్ జెండా ఎగురుతోందని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారులి. పార్టీ కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మోరీల్ శ్రీనివాస్, అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ కోటగిరి శ్రీనివాస్, కిషన్, జుబేర్, ధర్మతేజ, మోచి గణేష్, సాయిబాబా, రమేష్, శ్రీనివాస్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందూరు వేదికగా రాజకీయ పునరేకీకరణకు కవిత శ్రీకారం!

◆ **రేపు నిజామాబాద్‌లో 'పాంచజన్య సంకల్ప సభ'..**
◆ **రాబోయే ఎన్నికలే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన వ్యూహం**

నిజామాబాద్, /ఆగస్టు 30/ (జనసంఘర్షణ):
ఇందూరు వేదికగా రాజకీయ పునరేకీకరణకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడుగులు వేస్తున్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని తెలంగాణవాదులు, ఉద్యమకారులు, వివిధ పార్టీల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా రేపు నిజామాబాద్‌లో 'పాంచజన్య సంకల్ప సభ' నిర్వహించనున్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారిగా సొంతగడ్డ ఇందూరుకు వస్తున్న కవిత.. ఈ సభా వేదికగా పార్టీ ప్రధాన ఎజెండాతో పాటు భవిష్యత్ రాజకీయ కార్యాచరణను ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఇందూరుతో కవితకు ప్రత్యేక అనుబంధం!**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గతంలో జరిగిన రాజకీయ పరిణామాల్లో కవిత కీలకంగా వ్యవహరించారని పార్టీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. తెలంగాణవాదులు, పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ఎన్నికల్లో పార్టీ విజయానికి ఆమె క్రియాశీలకంగా పనిచేశారని పేర్కొంటున్నాయి. తెలంగాణ జాగృతి ద్వారా బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించిన కవిత.. రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న తెలంగాణ రక్షణ సేన పార్టీని ఏర్పాటు చేసిన అనంతరం తొలిసారిగా ఇందూరు గడ్డపై అడుగుపెడుతుండటంతో సభపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

**సామాజిక న్యాయ తెలంగాణే లక్ష్యం!**

తెలంగాణ రక్షణ సేన ప్రధాన ఎజెండా అయిన 'పాంచజన్యం'ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. భౌగోళిక తెలంగాణను సబ్బండ వర్గాల వికాసం, సాధికారతతో కూడిన సామాజిక న్యాయ తెలంగాణగా తీర్చిదిద్దేందుకు బ్లూప్రింట్‌ను కవిత ప్రకటించనున్నట్లు వెల్లడించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై విద్య, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేలా విద్య, వైద్యం ఉచితంగా అందించే విధానం, నిరుద్యోగ యువతకు 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, తెలంగాణ ఉద్యమకారులకు లక్ష సూపర్ న్యూమరరీ పోస్టులు కల్పించే ప్రతిపాదనలను సభలో వివరించనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే యువత స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందించేలా బ్యాంకు లింకేజీతో సంబంధం లేకుండా రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు ప్రభుత్వ హామీతో రుణాలు అందించే విధానాన్ని ప్రకటించనున్నట్లు చెబుతున్నారు. రైతును రాజుగా చేసేందుకు తీసుకోబోయే చర్యలు, సామాజిక న్యాయం కోసం పార్టీ రూపొందించిన కార్యాచరణను సైతం కవిత వివరించనున్నట్లు సమాచారం.

**25 వేల మందికి పైగా తరలింపు!**

నిజామాబాద్ ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు పాంచజన్య సంకల్ప సభ జరగనుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 25 వేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సభా వేదిక నుంచే కవిత 'పాంచజన్యం' పూరించి, తన రాజకీయ ప్రస్థానానికి అండగా నిలిచిన ఇందూరు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

**కవిత పర్యటన ఇలా..**

సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇందల్వాయి మండలం గన్నారంలో తెలంగాణ రక్షణ సేన జెండాను ఎగురవేస్తారు. అనంతరం మాధవనగర్ సాయిబాబా ఆలయం వద్ద నుంచి ర్యాలీగా నిజామాబాద్ నగరానికి బయలుదేరుతారు. పులాంగ్ చౌరస్తా- రాజరాజేంద్ర చౌరస్తా - పెద్దబజార్ - నెహ్రూ పార్క్ - గాంధీచౌక్ - బస్టాండ్ మీదుగా ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 నుంచి 3.45 గంటల మధ్య కవిత సభా వేదిక వద్దకు చేరుకోనున్నట్లు




పార్టీ వర్గాలు తెలిపాయి.

**సభకు భారీ ఏర్పాట్లు**

పాంచజన్య సంకల్ప సభ నేపథ్యంలో నిజామాబాద్ నగరంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రధాన కూడళ్లను పార్టీ జెండాలు, తోరణాలతో అలంకరించగా.. నగరానికి వచ్చే మార్గాల్లో సభకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తల కోసం కలెక్టరేట్ గ్రౌండ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేపట్టారు. తాగునీరు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. సభ అనంతరం నందిపేట మండలం సీహెచ్ కొండూరులోని శ్రీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని కవిత సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇందూరు గడ్డపై రేపు జరగనున్న పాంచజన్య సంకల్ప సభ.. కవిత రాజకీయ భవిష్యత్ వ్యూహానికి వేదికగా మారుతుందా? తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలుకుతుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్?

◆ **వారం, పది రోజుల్లో కేబినెట్ విస్తరణకు అవకాశం..**
◆ **భారీ మార్పులు, చేర్పులపై జోరుగా చర్చ!!!!**

హైదరాబాద్/ఆగస్టు 30/ (జనసంఘర్షణ):



తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. మరో వారం, పది రోజుల్లో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందనే ప్రచారం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కేబినెట్ విస్తరణతో పాటు మంత్రివర్గంలో భారీ స్థాయిలో మార్పులు, చేర్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ముఖ్యంగా కొందరు మంత్రుల శాఖల మార్పు, ఒకరిద్దరికి ఉద్వాసన పలికి కొత్త వారికి అవకాశం కల్పించడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

**కొండా సురేఖపై చర్యలు ఉంటే.. ఆది శ్రీనివాస్‌కు అవకాశం?**

మంత్రి కొండా సురేఖపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటే, ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా ఉన్న ఆది శ్రీనివాస్‌కు కేబినెట్‌లో చోటు దక్కే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

**స్పీకర్ మార్పుపైనా ఊహాగానాలు!**

ప్రస్తుత స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటే, స్పీకర్ పదవి ఖాళీ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం ఉందనే ప్రచారం కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

**కేబినెట్‌తో పాటు కీలక మార్పులు..!**

మంత్రివర్గ విస్తరణ ఒక్కటితోనే కాకుండా స్పీకర్ మార్పు, మంత్రుల శాఖల పునర్విభజన, ఒకరిద్దరు మంత్రుల తొలగింపు, కొత్త ముఖాలకు అవకాశం వంటి పలు కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చలు, రాజకీయ వర్గాల అంచనాలే కాగా, మంత్రివర్గ విస్తరణ తేదీ, మార్పులు చేర్పులపై ప్రభుత్వం లేదా కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. దీంతో చివరి నిమిషంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయన్నది ఉత్కంఠగా మారింది.

# సోషల్ మీడియా వారియర్‌పై ఎస్సై దాష్టీకం?

◆ **విచారణ పేరుతో చితకబాది..**
◆ **ముఖంపై మూత్రం పోశారంటూ బాధితుడి సంచలన ఆరోపణలు!**

నాగర్‌కర్నూల్,/ ఆగస్టు 30/ (జనసంఘర్షణ):
సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటున్న ఓ యువకుడిపై పోలీస్‌స్టేషన్‌లోనే దాడి జరిగిందన్న ఆరోపణలు నాగర్‌కర్నూల్ జిల్లాలో కలకలం రేపుతున్నాయి. తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామానికి చెందిన పాలమూరు మహేందర్ తనను విచారణ పేరుతో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఎస్సై, ఓ కానిస్టేబుల్ కలిసి తీవ్రంగా కొట్టారని ఆరోపించారు. బాధితుడి కథనం ప్రకారం.. ఓ యువతికి సంబంధించిన వ్యవహారంపై విచారణ కోసం మంగళవారం తనను తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారని, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అక్కడే కూర్చోబెట్టారని తెలిపారు. అనంతరం ఎలాంటి వివరాలు అడగకుండానే తనపై దాడి చేశారని ఆరోపించారు. పడుకోబెట్టి రబ్బర్ బెల్ట్‌తో కొట్టారని, తాను తప్పు చేయలేదని చెప్పినా వినిపించుకోలేదని వాపోయారు.

**"నీళ్లు అడిగితే.. ముఖంపై మూత్రం పోశారు"**


తనపై దాడి చేయడంతో పాటు బూతులు తిడుతూ దుర్భాషలాడారని మహేందర్ ఆరోపించారు. ఉదయం నుంచి ఏమీ తినకుండా స్టేషన్‌కు వచ్చానని, ఆకలిగా ఉందని చెప్పినా పట్టించుకోలేదన్నారు. అంతేకాకుండా దాహంగా ఉందని నీళ్లు అడిగిన సమయంలో ఎస్సై తన ముఖంపై మూత్రం పోశాడంటూ తీవ్ర ఆరోపణ చేశారు. ఈ ఆరోపణలు నిజమా కాదా అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

**"నా గురించి తెలుసా..?" అంటూ బెదిరించారంటూ ఆరోపణ**

తనను బెదిరిస్తూ ఎస్సై తీవ్ర వ్యాఖ్యలు చేశారని మహేందర్ ఆరోపించారు. తనకు సోషల్ మీడియా ఇన్‌చార్జి బాధ్యత ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తూ బెదిరించారని తెలిపారు. తాను తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, కానీ ఎలాంటి తప్పు చేయకుండానే స్టేషన్‌కు పిలిపించి దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఘటనతో తీవ్ర అవమానానికి గురైన మహేందర్ నాగర్‌కర్నూల్ డీఎస్పీని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు సందర్భంగా కన్నీటిపర్యంతమయ్యారు.

**చట్టం అందరికీ సమానమే.. అధికార దుర్వినియోగానికి తావులేదా?**

ఈ ఘటనపై అధికారికంగా పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఆరోపణలపై పోలీసు అధికారుల వివరణ తెలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ వారు అందుబాటులోకి రాలేదని సమాచారం. ప్రజలను రక్షించాల్సిన బాధ్యత కలిగిన వ్యవస్థలోనే ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకర పరిణామం. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను



ప్రజల ముందుంచి స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కూడా అధికారులదే.

**ప్రజా ప్రతినిధులు.. ఉన్నతాధికారులు స్పందించాలి!**

పోలీస్‌స్టేషన్‌లో చట్టబద్ధమైన విచారణకు, శారీరక దాడికి మధ్య స్పష్టమైన గీత ఉండాలి. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలి. "పోలీసు అధికారం ప్రజల భద్రత కోసం..భయపెట్టేందుకు కాదు. చట్టాన్ని కాపాడాల్సిన వారే చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలు వస్తే ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుంది. అందుకే నిష్పక్షపాత విచారణే సమాధానం" అని పలువురు ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు.
గమనిక:... పై కథనంలోని ఎస్సై, కానిస్టేబుల్‌పై వచ్చిన ఆరోపణలు బాధితుడు మహేందర్ చేసినవే. వాటిపై అధికారిక పోలీసు ప్రకటన లేదా విచారణ ఫలితాలు వెలువడాల్సి ఉంది.

# కొత్త ఓటరు నమోదు ప్రారంభం!

◆ **18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి**
◆ **అర్హత ఉన్న యువత ఒక్కరూ ఓటు హక్కును కోల్పోవద్దు!!!**

హైదరాబాద్ తెలంగాణ, ఆగస్టు 30 (జనసంఘర్షణ):




18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. 2008 అక్టోబర్ 1 లేదా అంతకు ముందు జన్మించిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులు అని ఆమె తెలిపారు. అర్హత కలిగిన యువత తమ వివరాలను నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

**ఓటు హక్కు.. ప్రతి పౌరుడి బాధ్యత**


18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఆలస్యం చేయకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విషయాన్ని తెలియజేయాలని నిర్మల గోవర్ధన్ రెడ్డి కోరారు. "ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యత కూడా. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలి" అని ఆమె పేర్కొన్నారు.

**యువతే ప్రజాస్వామ్యానికి బలం"**

నూతన ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని, ఓటరు జాబితాలో పేరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అర్హత ఉన్న ఒక్కరు కూడా ఓటరు జాబితాలో పేరు లేకుండా ఉండకూడదని, ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.

# జెండాను అవమానిస్తే ఊరుకోం!!!??

◆ **న్యూయార్క్‌లో త్రివర్ణ పతాకంపై ఖలిస్థాన్ అనుకూలుల దుశ్చర్య.. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తీవ్ర హెచ్చరిక**




న్యూయార్క్/, ఆగస్టు 30:/జన సంఘర్షణ)
(ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో పాల్గొన్న కార్యక్రమం సందర్భంగా నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఖలిస్థాన్ అనుకూలులుగా పేర్కొంటున్న కొందరు నిరసనకారులు భారత జాతీయ జెండాను అవమానించినట్లు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. త్రివర్ణ పతాకాన్ని నేలపై పడేసి తొక్కడం, చించేందుకు ప్రయత్నించడం వంటి దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే భారత దేశాన్ని, జాతీయ జెండాను అవమానించే చర్యలను మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.

**"దేశాన్ని, జాతీయ జెండాను అవమానించొద్దు.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయి"**

రాజకీయ, సిద్ధాంతపరమైన వ్యతిరేకత ఏదైనా వ్యక్తం చేసుకోవచ్చని, కానీ జాతీయ ప్రతీకలను అవమానించడం మాత్రం ఆమోదయోగ్యం కాదని రిజిజు హెచ్చరించారు. విదేశీ గడ్డపై భారత జాతీయ పతాకానికి అవమానం జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. "విమర్శించే స్వేచ్ఛ మీకుంది.!!. కానీ మా దేశాన్ని దూషించొద్దు. జాతీయ జెండాను అవమానించొద్దు. అలాంటి చర్యలు మీకే ప్రమాదకరం" అంటూ ఆయన హెచ్చరిక జారీ చేసినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. జాతీయ జెండా భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, దానిని అవమానించే ఎలాంటి చర్యలనైనా తీవ్రంగా పరిగణించాల్సిందేనని కేంద్ర మంత్రి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఇంటి కల.. అప్పుల ఉచ్చు.. ఇద్దరు తండ్రుల విషాద ముగింపు

- **హౌసింగ్ ఫైనాన్స్ భారంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విషాద ఘటనలు**
- **రుణ వసూళ్ల పేరుతో వేధింపులకు పాల్పడితే సహించేది లేదు..**
- **ఉన్నతాధికారులు, నియంత్రణ సంస్థలు కఠినంగా స్పందించాలి!**

కామారెడ్డి,/ ఆగస్టు 30/ (జనసంఘర్షణ): సొంతింటి కల.. పిల్లలకు భద్రమైన భవిష్యత్తు ఇవ్వాలన్న ఆశ.. కానీ అప్పుల భారం చివరకు ఆ కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇటీవల వెలుగుచూసిన రెండు ఘటనలు రుణభారం, ఈఎంఐల ఒత్తిడి, ఆర్థిక సమస్యలు సామాన్య కుటుంబాలపై ఎంతటి ప్రభావం చూపుతున్నాయో చర్చకు తెచ్చాయి. ఒకే నెలలో చోటుచేసుకున్న ఈ ఘటనల్లో ఇద్దరు తండ్రులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వారి కుటుంబాల్లో చిన్నారులు తల్లిదండ్రుల అండ కోల్పోయారు. దీంతో ఇంటి కోసం తీసుకున్న అప్పు.. చివరకు కుటుంబానికే కన్నీటి గాథగా మారడం అత్యంత బాధాకరం.

**రూ.90 లక్షల ఇంటి కల.. విషాదంగా ముగిసిన జీవితం!**

నిజామాబాద్ వినాయక్‌నగర్‌కు చెందిన శేషాల నరేష్ కుటుంబం సొంతింటి కోసం భారీగా అప్పులు చేసినట్లు సమాచారం. విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆయనకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. సుమారు రూ.90 లక్షల వరకు అప్పులు చేసి ఇల్లు కొనుగోలు చేసినప్పటికీ, ఆశించిన విధంగా రుణ సదుపాయం లభించకపోవడంతో ఆర్థిక ఒత్తిడి పెరిగినట్లు కుటుంబ సభ్యుల కథనం. అప్పులు, రుణదాతల ఒత్తిడి, మానసిక వేదన చివరకు విషాదానికి దారితీసినట్లు సమాచారం. “పిల్లలను బాగా చదివించండి” అంటూ ఆయన రాసినట్లు చెబుతున్న లేఖ కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది.

**రోజుకు రూ.400 కూలీ.. లక్షల్లో రుణభారం!**

మరో ఘటన నస్రుల్లాబాద్ మండలం బస్వాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీగా పనిచేసే పిట్టల విఠల్ తన ఇద్దరు చిన్నారుల కోసం ఇంటిని నిర్మించుకునేందుకు రుణాలు తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుమారు రూ.13 లక్షల మేర వివిధ రుణాలు తీసుకున్న ఆయనకు ఈఎంఐల చెల్లింపులు భారంగా మారినట్లు సమాచారం. రుణ చెల్లింపులు నిలిచిపోవడంతో ఇంటికి సీజ్ నోటీసు, బోర్డు పెట్టిన ఘటన కూడా చోటుచేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఆయన మృతిచెందడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది.

**ఇది ఇద్దరి విషాదమే కాదు.. ఆలోచించాల్సిన హెచ్చరిక!**

ఈ రెండు ఘటనల్లో పరిస్థితులు వేర్వేరు అయినప్పటికీ.. అప్పులు, ఆదాయానికి మించిన ఆర్థిక భారం, ఈఎంఐ ఒత్తిడి, రుణ వసూళ్లపై భయం వంటి అంశాలు సామాన్య కుటుంబాలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయన్న చర్చకు దారితీశాయి. సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే ఆశతో రుణాలు తీసుకునే ముందు కుటుంబ ఆదాయం, నెలవారీ ఖర్చులు, ఈఎంఐ భారం, వడ్డీ రేటు, రుణ నిబంధనలు తదితర అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**ఫైనాన్స్ సంస్థలకు ఉన్నతాధికారుల హెచ్చరిక అవసరం!**

రుణం తీసుకున్న వ్యక్తి చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటే చట్టబద్ధమైన, గౌరవప్రదమైన రికవరీ విధానాలనే పాటించాలి. బెదిరింపులు, అసభ్య ప్రవర్తన, అనుచిత ఒత్తిడి వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదు. హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు, రుణ వసూలు సంస్థల పనితీరుపై జిల్లా స్థాయిలో అధికారులు నిఘా పెట్టాలని, రుణగ్రహీతల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. రుణ వసూళ్ల పేరుతో ఎవరైనా చట్టవిరుద్ధంగా వేధింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు వస్తే సంబంధిత ఉన్నతాధికారులు, నియంత్రణ సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**అప్పు కష్టాల్లో ఉన్నవారు మౌనం వహించొద్దు**

ఈఎంఐ చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదురైతే సమస్యను దాచిపెట్టకుండా సంబంధిత రుణ సంస్థను సంప్రదించి రుణ పునర్వ్యవస్థీకరణ, గడువు పొడిగింపు వంటి చట్టబద్ధమైన మార్గాలను పరిశీలించాలి. అవసరమైతే న్యాయ, ఆర్థిక సలహా తీసుకోవాలి. ఆర్థిక ఇబ్బందులు



ఎదురైనప్పుడు ఒంటరిగా భరించకండి. కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా విశ్వసనీయ వ్యక్తులతో మాట్లాడటం ఎంతో ముఖ్యం.

**నలుగురు చిన్నారులకు మిగిలింది.. తీరని లోటే**

ఒక కుటుంబంలో 9, 7 ఏళ్ల ఇద్దరు చిన్నారులు.. మరో కుటుంబంలో 5, 3 ఏళ్ల ఇద్దరు చిన్నారులు. ఇల్లు ఉండొచ్చు.. అప్పులు ఉండొచ్చు.. కానీ తండ్రి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. ఒక ఇల్లు కుటుంబానికి భద్రత, భరోసా ఇవ్వాలి కానీ.. ప్రాణాలను బలిగొనే ఆర్థిక ఉచ్చుగా మారకూడదు.

**ఉన్నతాధికారులు కళ్లు తెరవాలి...**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రుణ వసూళ్లు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారం, అనధికార ఆర్థిక కార్యకలాపాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా అవగాహన కార్యక్రమాలు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు, ఆర్థిక సలహా కేంద్రాలను మరింత అందుబాటులోకి తీసుకురావాలి. “ప్రజల ఇళ్లను కాపాడాల్సిన రుణ వ్యవస్థ. ప్రజల జీవితాలను కూల్చే ఒత్తిడిగా మారకూడదు. చట్టాన్ని అతిక్రమించి రుణ వసూళ్లకు పాల్పడే వారిపై ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలి” అని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా హనుమాన్ భక్తి కార్యక్రమాలు




కోటగిరి/, ఆగస్టు 30/ (జనసంఘర్షణ): కోటగిరి మండలంలో హనుమాన్ భక్త బృందం, ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీహరి వారకరి, శాస్త్రీయ సంగీత్ శిక్షణ సంస్థ, శ్రీక్షేత్ర ఆలంది ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి 9వ తేదీ వరకు ప్రత్యేక భజన, హరికీర్తన కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

**సెప్టెంబర్ 9న కాలాకీర్తన్.. మహా అన్నప్రసాదం**

ఈ కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 9, బుధవారం హ.భ.ప. శ్రీ లక్ష్మీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో కాలాకీర్తన్ నిర్వహించనున్నారు. గురుదక్షిణను బొట్టె రాజు సమర్పించనున్నారు.

**నిత్య కార్యక్రమాలు**

ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుంచి 6 గంటల వరకు కాకడ భజన, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గాథభజన, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు హరిపాఠ్, రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు హరికీర్తన నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 11 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు హరి జాగరణ, భజన కొనసాగనుంది. హ.భ.ప. హరిదాస్ మహారాజ్ మెతేవార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8న ఉదయం 11 గంటలకు గాథపూజ, అదే రోజు సాయంత్రం 5 గంటలకు పల్లకిసేవ నిర్వహించనున్నారు.

**వివిధ గ్రామాల నుంచి భజన మండళ్లు**

హెగోలి, తగిలేపల్లి, సుద్దులం, మల్కాపూర్, సుంకిని, మందర్నా, వరి, హంగర్గ, పోతంగల్, కోటగిరి, సాటాపూర్, చిక్కడపల్లి తదితర గ్రామాల జాగరణ భజన మండళ్లు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నాయి. కాకడ ప్రముఖులుగా ఎల్లప్ప మహారాజ్, శ్రీ గంగారాం మహారాజ్ (నెమ్లి), తులసిరాం మహారాజ్ (హంగర్గ), భూమయ్య మహారాజ్ (పోతంగల్), అశోక్ మహారాజ్ (హంగర్గ), శివరాజ్ పటేల్, గంధపు ప్రకాష్ (గాయత్), గాండ్ల భూమయ్య (కోటగిరి), ఎల్లప్ప, డా. సాయిలు, శకుంతల, సాయిలు, బాబన్న తదితరులు పాల్గొననున్నారు.

**భక్తులకు అన్నదానం**

సెప్టెంబర్ 2 నుంచి 9వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారాన్ని బర్ల సాయిలు అందించనున్నారు. సెప్టెంబర్ 9న భక్తుల కోసం మహా అన్నప్రసాదాన్ని మాశెట్టి గణేష్ సేట్ సమర్పించనున్నారు.

**ప్రధాన దాతల సహకారం...**

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు బర్ల మధుకర్ కోటగిరి గ్రామ (సర్పంచ్), బీర్కూర్ గంగాధర్ (ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు), పత్తి లక్ష్మణ్ (మాజీ సర్పంచ్), పందిముక్కుల అనీల్ (యశశ్రీ హైస్కూల్), కూచి సిద్ధు (సొసైటీ చైర్మన్), వడ్ల శ్రీనివాస్, వరగంటి లక్ష్మికాంత్ (లక్ష్మీనరసింహ వాటర్ ప్లాంట్), బీర్కూర్ శ్యాం, చిత్తరి రాజు (పూజ సామాగ్రి దాత), కప్ప సంతోష్ (రాజన్న ఫర్టిలైజర్స్-సౌండ్ సిస్టమ్ దాత) తదితరులు సహకారం అందిస్తున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ, హనుమాన్ భక్త బృందం, సమస్త భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# దొడ్డపల్లి సప్త కనికలమ్మ దీపస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

చిత్తూరు ఆగస్టు 30 (జనసంఘర్షణ): చిత్తూరు నగరంలోని దొడ్డిపల్లిలో వెలసిన సప్త కనికలమ్మ ఆలయంలో ఆదివారం జరిగిన నూతన దీప స్థంభం ప్రతిష్ట, నాగలమ్మకు నూతన మండపం, నాగాలమ్మ ప్రతిష్టకార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలాజీ, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, స్థానిక నాయకులు నళిని తిరకుమరన్, అముద, రాజేష్ కుమార్ రెడ్డి, గోపాలకృష్ణ, కూటమి నాయకులు, ఉభయదారులు పాల్గొన్నారు.



# నల్లమల గుండెల్లో నుంచి.. కరువు నేల గుండెల్లోకి కృష్ణమ్మ!

- **వెలిగొండ ప్రాజెక్టుతో ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి కొత్త ఆశలు..**
- **దశాబ్దాల నిరీక్షణకు తెర**

ప్రకాశం జిల్లా,/ ఆగస్టు 30 (జనసంఘర్షణ):




నల్లమల కొండల గుండెలను చీల్చుకుంటూ.. సొరంగ మార్గాల మీదుగా కృష్ణమ్మ కరువు నేల వైపు అడుగులు వేస్తోంది. శ్రీశైలం జలాశయం నుంచి బయలుదేరిన కృష్ణా జలాలు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం పశ్చిమ ప్రాంతాలకు చేరువవుతుండటంతో ఈ ప్రాంత ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

**ఇది కాలువ కాదు.. ఒక ప్రాంతం భవిష్యత్తు**

దట్టమైన నల్లమల అడవులు.. ఎత్తైన కొండలు.. భూమి పొరలను చీల్చుకుంటూ నిర్మించిన సొరంగ మార్గాలు.. ఎన్నో ఏళ్ల ఇంజనీర్ల శ్రమకు ప్రతిరూపంగా వెలిగొండ ప్రాజెక్టు నిలుస్తోంది. ఏళ్ల తరబడి వర్షాల కోసం ఆకాశం వైపు చూసిన రైతు కళ్లకు.. ఇప్పుడు కొండల కింద నుంచి కృష్ణమ్మ రాక కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చింది.

**కరువు నేలకు కృష్ణమ్మ వరం!**

కరువుతో సహజీవనం చేసిన నేల ఇది. నీటి కోసం బోర్లు తవ్వి.. భూగర్భ జలాల కోసం ఎదురుచూసిన రైతుల ప్రాంతం ఇది. సాగునీరు లేక పంటలు ఎండిపోవడం.. ఉపాధి కోసం కుటుంబాలు వలస వెళ్లడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. అలాంటి నేలపైకి కృష్ణమ్మ జలాలు చేరితే.. ఎండిన బోర్లకు ఊపిరి పోయడంతో పాటు, సాగుభూములకు కొత్త జీవం వస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

**వలసలకు అడ్డుకట్ట పడేనా?!**

నీరు అందుబాటులోకి వస్తే వ్యవసాయ రంగం బలోపేతం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. సాగు విస్తీర్ణం పెరిగితే రైతుల ఆదాయానికి ఊతం లభించడమే కాకుండా, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితులు తగ్గే అవకాశం ఉందని ప్రజలు ఆశిస్తున్నారు. ఒకప్పుడు “ఇక్కడ నీరు ఎక్కడుంది?” అని ప్రశ్నించిన నేలలో.. భవిష్యత్తులో “ఈ నీటితో ఇంకెన్ని ఎకరాలు పండించగలం?” అనే చర్చ వినిపించాలన్నదే రైతుల ఆకాంక్ష.

**వెలిగొండ.. కేవలం ప్రాజెక్టు కాదు!**


వెలిగొండను కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టుగా చూడలేం. దశాబ్దాలుగా నీటి కోసం ఎదురుచూస్తున్న ప్రాంత ప్రజల ఆశలకు ప్రతీకగా ఇది మారింది. శ్రీశైలం నుంచి నల్లమల కొండల మీదుగా సొరంగాల్లో ప్రయాణించే కృష్ణమ్మ.. ప్రకాశం పశ్చిమ ప్రాంతాన్ని తాకే కొద్దీ అది కేవలం నీటి ప్రవాహం కాదు.. రైతు జీవితాల్లో కొత్త ఆశల ప్రవాహం.

**కృష్ణమ్మ అడుగులతో.. నవప్రకాశానికి నాంది**

ఎండిన నేలకు నీరు.. రైతుకు భరోసా.. గ్రామాలకు ఉపాధి.. ప్రాంతానికి అభివృద్ధి.. ఇదే వెలిగొండపై ప్రజల ఆశ. నల్లమల గుండెల్లో నుంచి.. కరువు నేల గుండెల్లోకి కృష్ణమ్మ ప్రయాణం మొదలైతే.. అది కేవలం నీటి ప్రయాణం కాదు.. తరతరాలుగా ఎదురుచూసిన ఒక ఆశకు రూపం.

# ఆన్‌లైన్‌లో కూతురి పెళ్లి చూసి.. అక్షింతలు చల్లిన తల్లిదండ్రులు

- **దూరం అమెరికాలో ఉన్నా.. ఆశీర్వాదాల్లో మాత్రం దగ్గరగానే.. పెళ్లి తంతును ఆన్‌లైన్‌లో వీక్షించిన తల్లిదండ్రులు**



హుజూర్‌నగర్, ఆగస్టు 30 (జనసంఘర్షణ): సాంకేతికత దూరాలను చెరిపేస్తున్న వేళ.. అమెరికాలో జరుగుతున్న తమ ఏకైక కుమార్తె వివాహాన్ని స్వగ్రామంలో ఉండే తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో వీక్షించి అక్షింతలు వేసి ఆశీర్వదించిన హృదయస్పర్శి ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జయరాజు, జ్యోతి దంపతుల ఏకైక కుమార్తె హిమబిందు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. అక్కడే ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రోహిత్ కుమార్‌తో పరిచయం ఏర్పడి, అనంతరం అది ప్రేమగా మారింది. ఇరువురి కుటుంబాల అంగీకారంతో శుక్రవారం రాత్రి అమెరికాలో వివాహ బంధంతో ఒక్కటయ్యారు.

**ఆన్‌లైన్‌లో పెళ్లి.. ఇంట్లో అక్షింతల సందడి!**

కూతురి వివాహానికి స్వయంగా హాజరు కాలేకపోయిన తల్లిదండ్రులు.. సాంకేతికతను ఉపయోగించుకుని పెళ్లి వేడుకను ఆన్‌లైన్‌లో ప్రత్యక్షంగా వీక్షించారు. పెళ్లి తంతు జరుగుతున్న సమయంలో తమ కూతురిపై అక్షింతలు చల్లి, మనసారా ఆశీర్వదించారు. కూతురి వివాహాన్ని కళ్లారా చూసిన ఆనందం ఒకవైపు.. తాము దూరంగా ఉండాల్సి రావడం మరోవైపు.. తల్లిదండ్రుల భావోద్వేగం కుటుంబ సభ్యులను సైతం కదిలించింది.

**గ్రామంలో ఘనంగా పెళ్లి విందు**

అమెరికాలో వివాహం జరిగిన అనంతరం వేపలసింగారం గ్రామంలో బంధువులు, స్నేహితులు, అతిథుల కోసం జయరాజు, జ్యోతి దంపతులు ప్రత్యేకంగా పెళ్లి విందు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**దూరం ఉన్నా.. ఆశీర్వాదం దగ్గరగానే**

దేశాలు దాటినా.. వేల కిలోమీటర్ల దూరం ఉన్నా.. తల్లిదండ్రుల ప్రేమకు దూరం ఉండదని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. సంప్రదాయాలకు సాంకేతికత తోడైతే.. దూరంగా ఉన్నా కుటుంబ ఆనందంలో భాగస్వాములు కావచ్చని ఈ వివాహం ఆదర్శంగా నిలిచింది. “కూతురి పెళ్లికి తల్లిదండ్రులు దూరంగా ఉన్నా.. వారి మనసు మాత్రం పెళ్లి వేదికపైనే ఉంది. ఆన్‌లైన్‌లో అక్షింతలు వేసినా.. ఆ ఆశీర్వాదంలో మాత్రం తల్లిదండ్రుల ప్రేమ పూర్తిగా నిండిపోయింది.”

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం | తెలుగు దినపత్రిక
సోమవారం
31 ఆగస్టు 2026

## కుప్పంలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్.

కుప్పం,ఆగస్టు 30 (జన సంఘర్షణ):




కుప్పంలో నేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన విలేకరులకు వివరాలు తెలిపారు. సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుప్పంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న సమావేశం మందిరంలో ఈ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుప్పం అర్బన్,కుప్పం రూరల్, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాలలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయాలన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- 14వ డివిజన్ నుండి 10కుటుంబాలు.

మనుబోలు. 30.8.2026(జన సంఘర్షణ):
నెల్లూరు రాంజీ నగర్‌లోని వైఎస్ఆర్సీపీ సిటీ కార్యాలయంలో.. వైఎస్ఆర్సీపీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణతో.. 14వ డివిజన్ ఇన్‌చార్జ్ గిరిరెడ్డి గారి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోఆదివారం చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి.. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైఎస్ఆర్సీపీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నూతన సభ్యులకు అభినందనలు తెలిపిన చంద్రశేఖర్ రెడ్డి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అలాగే.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ.. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు సూచించారు. నెల్లూరు నగరంలో కొనసాగుతున్న చేరికలు.. వైఎస్ఆర్సీపీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

## చల్లా రామచంద్రారెడ్డికి వేలాదిగా సంఘీభావం తెలిపిన అభిమానులు టిడిపి శ్రేణులు





పుంగనూరు ఆదివారం ఆగస్టు 30 (జన సంఘర్షణ):
పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మార్పు చేయడంతో వేల సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు చల్లా రామచంద్రారెడ్డికి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నా పార్టీకి, నారా చంద్రబాబు నాయుడికి ఎప్పటికీ కట్టుబడి ఉంటా పదవి ఉన్నా లేకపోయినా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా ఏ సమస్య వచ్చినా కార్యకర్తలకు తోడుగా ఉంటా కార్యకర్తలు నాతో పాటు జైలుకు వెళ్లారు.. వారిని ఎప్పటికీ మర్చిపోను ఎప్పుడైనా కార్యకర్తలు తన దగ్గరకు రావచ్చని భరోసా ఇచ్చారు కొంతమంది ఓర్వలేక నాపై బురద రాజకీయాలు చేస్తూ నియోజకవర్గాల్లో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేశారు అని విమర్శ కార్యకర్తల ముందు చల్లా బాబురెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి భావోద్వేగంగా మాట్లాడారు. ప్రసంగం చివరలో కంటతడి పెట్టికున్నారు, మేమంతా మీకు తోడుంటాం అన్న అంటూ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## దొడ్డుపల్లి సప్త కనికలమ్మ దీపస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

చిత్తూరు ఆగస్టు 30 (జన సంఘర్షణ):
చిత్తూరు నగరంలోని దొడ్డిపల్లిలో వెలసిన సప్త కనికలమ్మ ఆలయంలో ఆదివారం జరిగిన నూతన దీప స్థంభం ప్రతిష్ట, నాగలమ్మకు నూతన మండపం, నాగాలమ్మ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలాజీ, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, స్థానిక నాయకులు నళిని తిరకుమరన్, అముద, రాజేష్ కుమార్ రెడ్డి, గోపాలకృష్ణ, కూటమి నాయకులు, ఉభయదారులు పాల్గొన్నారు.



## ముగిసిన బాస్కెట్ బాల్ టోర్నమెంట్

- నేడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చే బహుమతి ప్రదానం.


మనుబోలు.30.8.2026 (జన సంఘర్షణ):
సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచల మండల కేంద్రం అక్షరా విద్యాలయంలో బాలికల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ముగిసింది.నేడు సోమవారం సాయంత్రం మూడు గంటలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా బాస్కట్ బాల్ విజేతలకు బహుమతి ప్రధానం చేస్తారు. అక్షర విద్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా శనివారం బాలికల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా విజేతలైన జట్లకు ఎమ్మెల్యే బహుమతులను అందజేస్తారని అక్షర విద్యాలయం నిర్వాహకులు తెలిపారు.




## నేడు గంగారపు గోపి నూతన గృహప్రవేశం

- రాష్ట్ర మంత్రులు ఎంపీ ఎమ్మెల్యేలు రాక

పూతలపట్టు ఆగస్టు 30 (జన సంఘర్షణ):
జిల్లా టిడిపి సీనియర్ నాయకులు పూతలపట్టు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్. గంగారపు గోపి నూతన గృహప్రవేశం స్వగ్రామం లక్ష్మయ్యవూరులో సోమవారం అత్యంత వైభవంగా జరగనున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎంపీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ఒక ఎకరం పొలంలో చైనా టెక్నాలజీతో అత్యంత వైభవంగా ఇంద్ర భవనం వలే ఈ గృహాన్ని నిర్మించి ఉన్నాడు. గృహప్రవేశం అనంతరం సత్యనారాయణ వ్రతం నిర్వహించి వచ్చిన అతిథులకు స్వామివారి తీర్థప్రసాదాలు అన్నప్రసాదాన్ని అందించనున్నాడు.



## తీర్థంలో శాస్త్రోక్తంగా రెండవరోజు శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధానోత్సవాలు

బైరెడ్డిపల్లి, ఆగస్టు30(జన సంఘర్షణ):
బైరెడ్డిపల్లి మండలంలోని తీర్థం గ్రామంలో ఆదివారం రెండవరోజు శ్రీ రాఘువేంద్రస్వామి ఆరాధానోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్వా మత ఆచార్య గురువు కలియుగంలో కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రాఘవేంద్రస్వామి వారు శ్రావణ బహుళ విదియ రోజు శరీరంతో బృందావనం ప్రవేశంచేసినపరమ పుణ్య రోజు తీర్థం స్వామి వారి ఆలయంలో మూలవర్లకు పంచామృత అభిషేకం ,విశేష పూజలు ను అర్చకులు రమేష్ స్వామి చే కొనసాగింది. అనంతరం స్వామి ఉత్సమూర్తులను అలయంచుట్టు ప్రాకారోత్సవం నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్వేటి నగరం మాదిగ సంఘ అధ్యక్షుడుగా సుమన్



ఆగస్టు30 (జన సంఘర్షణ):
కార్వేటినగరం మాదిగ సంఘ అధ్యక్షుడుగా సుమన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఆదివారం కార్వేటి నగరం మండలం బంద్రేవు కాలనీ వద్ద కార్వేటినగరం మండల మాదిగ ల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా మాదిగ సంఘం ఇంచార్జ్ వెంకటాచలం పాల్గొన్నారు.. మాదిగల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.. కార్వేటినగరం మాదిగ సంఘ కమిటీని ఎన్నుకోవడం జరిగింది కార్వేటినగరం మండల మాదిగ సంఘ అధ్యక్షుడుగా సుమన్ నియమించమని జిల్లా అధ్యక్షుడు వెంకటాచలం తెలిపారు.. అనంతరం సుమన్ మాట్లాడుతూ కార్వేటి నగరం మండలంలో మాదిగల సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని మాదిగల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కార్వేటినగరం మండల మాదిగ సంగారెడ్డి సుమన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లిలో కనువిందు చేస్తున్న విరభూసిన బ్రహ్మకమలాలు



బైరెడ్డిపల్లి ఆగస్టు30 (జన సంఘర్షణ):
మండల కేంద్రం బైరెడ్డిపల్లి గాంధీ వీధిలో మాజీ వి.ఆర్ ఓ. కృష్ణమూర్తి,అమరావతి గృహంలో ఆదివారం రాత్రి ఒకే చెట్టులో 10 బ్రహ్మ కమలాలు విరభూసి చూపరులకు కనువిందు చేస్తున్నాయి. పలువురు ఈ బ్రహ్మ కమలాలు ను తిలకించి పలకరిస్తూ చెట్టు కు పూజలుచేపట్టడం విశేషం.

## బంగారు తిరుచ్చి పై ఊరేగిన సుందరరాజస్వామి

తిరుచానూరు, ఆగస్టు 30 (జన సంఘర్షణ):
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సుందరరాజస్వామివారు ఆదివారం బంగారు తిరుచ్చిపై మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీ సుందరరాజస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు ఉభయ దేవేరులతో కలసి తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవిఎస్వో శ్రీహరిరావు, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ ముని చెంగల్రాయులు, అర్చకులు బాబు స్వామి, ఇన్స్పెక్టర్లు చలపతి, లక్ష్మీకాంత్, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.



Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co